# తొలి అక్షరం


తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 41 పేజీలు - 6 శనివారం 04 జనవరి 2025


## ఆత్మహత్యలే పరిష్కారం కాదు : ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి3:** చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలకు పాల్పడవద్దని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఇటీవల వరుసగా పోలీసుల ఆత్మహత్యల నేపథ్యంలో ఆయన స్పందించారు. అనవసర విషయాల్లో తలదూర్చి మనస్తాపాలకు లోను కావొవద్దన్నారు. ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే తమ కుటుంబాలతో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఎవరి ఎవరికి చెప్పకుండా ఉంటే అవి ఆత్మహత్యలకు పురిగొల్పు తాయన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పోలీసు సిబ్బందికి తగిన కౌన్సెలింగ్, సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. తెలంగాణలో గత 30 రోజుల్లోనే ఆరు మంది పోలీసులు తమ విలువైన ప్రాణాలను చేజేతులా నాశనం చేసుకున్నారని ఆర్ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న కూడా ఒక కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నారు.



## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి3:** ఫార్ములా ఈ-రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో ఈ నెల 6న ఉదయం పది గంటలకు విచారణకు హాజరు కావాలని ఏసీబీ నోటీసుల్లో పేర్కొంది. అంటే వచ్చే సోమవారం కేటీఆర్ విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. ఇటీవల దాన కిశోర్‌ను ఏడు గంటల పాటు విచారించిన ఏసీబీ పలు వివరాలను తీసుకుంది. దాన కిశోర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకువెళు తోంది. ఈ క్రమంలోనే కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

నేను ఎలా జీవిస్తున్నానో

## ప్రజలకు తెలుసు




- కావాలంటే అద్దాల మేడలో ఉండేవాడ్ని : ప్రధాని మోదీ




## నటుడు అల్లు అర్జున్‌కు ఊరట

- సంధ్యా థియేటర్ ఘటనలో రెగ్యులర్ బెయిల్ మంజూరు

## గ్రేటర్ హైదరాబాద్‌లో పక్కగా మంచినీటి వ్యవస్థ

- రాబోయే 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్లాన్
- ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ సౌకర్యం
- పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రణాళికలు
- జలమండలి బోర్డు సమావేశంలో సీఎం రేవంత్ దిశానిర్దేశం



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి3:** 2050 నాటికి పెరిగే జనాభా అవసరాలకు తగినట్టుగా హైద రాబాద్ మహానగర మంచినీటి సరఫరాకు మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జలమం డలి అధికారులను ఆదేశించా రు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్య మంత్రి అధ్యక్షతన హైదరాబాద్ జలమండలి బోర్డు తొలి సమావే శం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగింది. తాగునీటితో పాటు భవిష్యత్తు అవసరాలకు తగినట్టుగా సివరేజీ ప్రణాళికను రూపొందించడంలో ఏజెన్సీలు,

వివరాలు 2లో

ఇది ప్రజా ప్రభుత్వం కాదు..

## కోతల ప్రభుత్వం

- రైతు భరోసాపై మరోమారు మోసం చేసే యత్నం
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి3:** ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. ప్రజలను మోసం చేసే ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ చేతల ప్రభుత్వం కాదు మాటల ప్రభుత్వం, కోతల ప్రభుత్వమని మండిపడ్డారు. రైతు భరోసా లో కోతలు పెట్టే కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు ఎందరు ప్రభుత్వం దగ్గర డేటా ఉందని, దద్దమ్మ ప్రభుత్వం రైతుల నుండి దరఖాస్తులు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ఫసల్ భీమా ఊసే లేదు.. రైతు భరోసా కింద ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని కిషన్ రెడ్డి విమర్శించారు. రైతుల మీద అక్రమ కేసులు పెట్టి? రైతులకు సంకెళ్లు వేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, అప్పుడు బీఆర్ఎస్ రైతులకు సంకెళ్లు వేస్తే ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు వేస్తుంది

వివరాలు 2లో




ప్రభుత్వ సహకారంతో

## మరింత అభివృద్ధి

- నుమాయిష్ ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్

బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా

## మంత్రి శ్రీధర్ బాబు

- క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళిక ఉందని వెల్లడి
- క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి3:** తమ ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళి కలతో ముందుకు వెళ్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సంకల్పించారని చెప్పారు. గ్రామీణ ప్రతిభను వెలికి తీయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికలు తయారు చేస్తున్నామని చెప్పారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి



శ్రీధర్ బాబును భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పులెల గోపీచంద్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లా డుతూ... బ్యాడ్మింటన్‌ను ప్రోత్సహించాలని

వివరాలు 2లో

## మెడికల్ సీట్లు ఖాళీగా ఉండడానికి వీల్లేదు

- రాష్ట్రాలకు సుప్రీం కీలక ఆదేశాలు




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 03:** వైద్య కళాశాలల్లో మెడికల్ సీట్లు ఖాళీగా ఉండటానికి వీల్లేదని ,మెడికల్ సీట్లకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలతో సహా ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీనిపై ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. వైద్య విద్యకు సంబంధించి సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో దాదాపు వెయ్యికి పైగా సీట్లు ఖాళీగా ఉండటంపై ఏప్రిల్ 2023లో సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఓ వైపు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో వైద్యుల కొరత ఉండటం, మరోవైపు ఇలా సీట్లు మిగిలిపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో చర్యలు చేపట్టిన కేంద్ర ప్రభుత్వం..

వివరాలు 2లో

## మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే స్ఫూర్తి

- కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి
- జ్యోతిబా పూలే జయంతి అంటే ఆడబిడ్డల పండుగ : ఎంఎల్‌సీ కవిత



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి3:** కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె కోరారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్‌లో నిర్వహించిన బీసీ సంఘాల మహాసభలో ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే సతీమణి సావిత్రిబాయి పూలే 194వ జన్మదినమని, దేశంలోని ఆడబిడ్డలం దరికీ నేడు పండగ దినమని కవిత చెప్పారు. సావిత్రబాయి పూలే పులి బిడ్డ అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. "సావిత్రిబాయిపూలే ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. చరిత్ర తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తు నిర్మాణం చేస్తారన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో బీసీలకు ఏం జరిగిందో ఒక్కసారి ఆలోచించాలని కోరారు. చాలా మంది కులం లేదని, కులరహిత సమాజం నిర్మిస్తామని గొప్పగొప్ప మాటలు చెప్తారు, కానీ భారతదేశంలో కులాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ కులాల ఆధారంగానే

వివరాలు 2లో

## తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

- ఆదిలాబాద్‌లో 7.2 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి3:** తెలంగాణలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతోందని వాతావరణ శాఖ వెల్లడించింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదు అవుతున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో ఈశాన్య గాలులు చురుకుగా వీస్తుండటంతో చలి తీవ్రత మరింత పెరిగిందని పేర్కొంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రత 12.8 డిగ్రీల నుంచి 7.2 డిగ్రీలకు పడిపోయిందని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలకు రెండు రోజుల పాటు

వివరాలు 2లో

## నేను ఎలా జీవిస్తున్నానో ప్రజలకు తెలుసు

**- కావాలంటే అద్దాల మేడలో ఉండేవాడ్నీ : ప్రధాని మోడీ**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 03:** మోదీ తన కోసం ఏమీ నిర్మించుకోలేదన్న విషయం ఈ దేశ ప్రజలకు తెలుసు అని, కానీ పేద ప్రజల కోసం మాత్రం నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించినట్లు ప్రధాని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నేను కూడా అద్దాల మేడ కట్టుకునేవాడిని అంటూ ఆమ్ ఆద్మీ పార్టీని ఆయన విమర్శించారు. ఇటీవల నిర్మించిన ఢిల్లీ సీఎం నివాసం కోసం భారీ మొత్తంలో ఖరీదైన వస్తువులను వాడారు. దానిపై ఆరోపణలు వస్తున్నాయి. పబ్లిక్ వర్క్స్ శాఖ రిలీజ్ చేసిన ఇన్వెంటరీలో విస్తుపోయే లెక్కలు ఉన్నాయి. సీఎం బంగ్లా కోసం చాలా హైఎండ్ ఎలక్ట్రానిక్ వస్తువుల్ని వాడినట్లు ఉన్నది. దీంతో బీజేపీ, ఆమ్ ఆద్మీ మధ్య రాజకీయ వేడి చెలరేగింది. గత పదేళ్ల నుంచి ఢిల్లీని ఆపద చుట్టేసిందని, అన్నాహజారేను ముందు పెట్టి, కొందరు నిజాయితీలేని వాళ్లు ఢిల్లీని ఆపదలోకి నెట్టేశారని, ఆప్ పార్టీ.. ఢిల్లీపై ఆపదలా పడి, మొత్తం దోచేసుకుంటోందని ప్రధాని విమర్శించారు. రాజకీయ, ఆర్థిక స్థిరత్వానికి ఇండియా సింబల్‌గా మారిందన్నారు. 2025లో భారత పాత్ర మరింత బలపడిందన్నారు. ఈ ఏడాది ప్రపంచ పట్టికలో ఇండియాను మరింత ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. ఇండియాను అతిపెద్ద ఉత్పత్తి దేశంగా మార్చాలన్నారు. ఢిల్లీ అభివృద్ధికి ఇది చాలా ముఖ్యమైన రోజు అని ప్రధాని మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు. జుగ్గి–జోప్రి అర్బన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు చెందిన 1675 ఫ్లాట్లను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. అశోక్ విహార్ ఏరియాలోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో నిర్మించిన ఈబ్ల్యూఎస్ ఫ్లాట్లకు చెందిన లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేశారు.

## నటుడు అల్లు అర్జున్‌కు ఊరట

**- సంధ్యా థియేటర్ ఘటనలో రెగ్యులర్ బెయిల్ మంజూరు**



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 03:** సినీనటుడు అల్లు అర్జున్ కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్ పిటిషన్‌పై ఇటీవల వాదనలు ముగియగా.. నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. రూ.50వేలు, రెండు పూచీకత్తులను సమర్పించాల్సిందిగా న్యాయస్థానం ఆదేశించింది.'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడంతో పోలీసులు ఆయన్ను జైలుకు తరలించారు. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో అల్లు అర్జున్ విడుదలయ్యారు.మరోవైపు నాంపల్లి కోర్టు విధించిన రిమాండ్ ముగియడంతో ఆయన వర్చువల్‌గా విచారణకు హాజరయ్యారు. అదే రోజు అల్లు అర్జున్ తరఫు న్యాయవాదులు రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది.

## మెడికల్ సీట్లు ఖాళీగా ఉండడానికి వీల్లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఈ అంశంపై అధ్యయనం చేసేందుకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు, ప్రైవేటు మెడికల్ కాలేజీల ప్రతినిధులతో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తాజాగా కొన్ని సిఫార్సులు చేయడంతో ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ అంశానికి సంబంధించిన పిటిషన్‌ను నేడు విచారించిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం.. మెడికల్ సీట్లు ఖాళీగా ఉండకూడదని స్పష్టం చేసింది. వివిధ భాగస్వామ్య పక్షాలతో సమావేశం ఏర్పాటు చేసి, ఆ తర్వాత ఓ కచ్చితమైన ప్రతిపాదనతో వస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశించిన న్యాయస్థానం.. మూడు నెలల్లో పూర్తి చేయాలని పేర్కొంటూ తదుపరి విచారణ ఏప్రిల్‌లో చేపడతామని తెలిపింది.




## గ్రేటర్ హైదరాబాద్‌లో పక్కగా మంచినీటి వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

కన్సల్టెన్సీలతో అధ్యయనం చేయిం చాలని ముఖ్యమంత్రి చెప్పారు.ప్రస్తుతం హైదరాబాద్ మహానగ రంలో జనాభాకు సరిపడే విధంగా తాగునీటి సరఫరా చేస్తున్నామని, నీటి సరఫరాకు నగరంలో మొత్తం 9.800 కిలోమీటర్ల మేర డిస్ట్రి బ్యూషన్ నెట్‌వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లతో నీటి సరఫరా చేస్తు న్నట్టు సమావేశంలో అధికారులు వివ రించారు. నగరానికి మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నుంచి నీటి సరఫరా జరుగుతుండగా, గోదావరి ఫేజ్ 2 ద్వారా మరింత నీటిని తరలించి ఉస్మాన్‌సాగర్ , హిమాయత్‌సాగర్ వరకు తాగునీటి సరఫరాకు డిజైన్ చేసిన ప్రాజెక్టుపై సమావేశంలో చర్చ జరిగింది. హైదరాబాద్ తాగునీటి అవసరాలకు సంబంధించి కన్సల్టె న్సీ ఇచ్చిన నివేదిక ఆధారంగా నీటి లభ్యత, లిఫ్టింగ్ వ్యయాన్ని దృష్టి లో పెట్టుకొని మల్లన్నసాగర్ నుంచే గోదావరి ఫేజ్–2 తాగునీటి సరఫరా ప్రాజెక్టు ను చేపట్టాలని నిర్ణయిం చారు. గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీలకు బదులు, సిటీ అవ సరాల దృష్ట్యా 20 టీఎంసీల నీటిని తరలించేలా మార్పులకు ఆమోదం తెలిపారు. హైదరాబాద్ జలమం డలి ఆదాయ వ్యయాల నివేదికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వా రా వివరించగా,జలమండలి తమ సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని, అం దుకు అనుసరించాల్సిన విధానా లను అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. జల మండలి కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమయ్యే నిధులను సమకూ ర్చుకోవాలని, తక్కువ వడ్డీతో రుణాలు తెచ్చుకునే ప్రత్యామ్నా యాలను ఎంచుకోవాలని ముఖ్య మంత్రి సూచించారు.అందుకు వీలుగా ప్రాజెక్టు డీపీఆర్ లు తయా రు చేయించాలని చెప్పారు. నగరం లో పలు ప్రాంతాలకు మంజీరా ద్వారా 1965 నుంచి నీటిని సర ఫరా చేస్తున్న పైపులైన్లకు కాలం చెల్లిన నేపథ్యంలో ప్రత్యామ్నా యంగా మరో అధునాతన లైన్ నిర్మించేలా కొత్త ప్రాజెక్టు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సహకారంతో మరింత అభివృద్ధి

**• నుమాయిష్ ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్**





**తొలి అక్షరం/హైదరాబాద్, జనవరి 03:** నుమాయిష్ ను ప్రభుత్వ సహకారంతో మరింత అభివృద్ధి చేసుకోవచ్చని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన(నుమాయిష్)–2025 కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, పీసీసీ చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ వీహెచ్, ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 84 వ నుమాయిష్ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. జనవరి 1న ప్రారంభం కావాల్సి ఉండగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి వల్ల శుక్రవారం ప్రారంభించినట్లు తెలిపారు. జమ్మూ నుండి ఇతర రాష్ట్రాల్లో ఎక్కడికి వెళ్లి కొనుక్కోవాలనుకున్న ఇక్కడే ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నుమాయిష్ లో దొరుకుతాయన్నారు. గతంలో ఎనిమల్ కంపీటిషన్ జరుగుతుండే దానిని మళ్ళీ ప్రారంభించాలని కోరారు. పాడి పంటలను ఎంకరేజ్ చేయాలన్నారు. ఇక్కడ నుమాయిష్ కార్యక్రమం జరుగుతుందని, విద్యా సంస్థలను ప్రోత్సహించడం లాంటివి ఈ కమిటీ చేస్తుందన్నారు. మా దగ్గర గిరిజనులు, పెదలు ఉన్నారు మా దగ్గర ఎగ్జిబిషన్ సొసైటీ ద్వారా ఏర్పాటు చేయండని అన్నారు. ఇప్పుడు 28 విద్యా సంస్థలు ఉన్నాయి వచ్చే నుమాయిష్ లోపు 30 కావాలన్నారు.

## ఇది ప్రజాప్రభుత్వం కాదు..కోతల ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

సంకెళ్ళు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు అండగా ఉందని, నవంబర్ 30 న నాలుగో విడత రుణమాఫీ చేస్తున్నట్టు రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు కిషన్ రెడ్డి. ఆ డబ్బులు ఇంకా రైతుల అకౌంట్ లలో చేరలేదని, ఇంకా నాలుగు సంవత్సరాలు అయిన రుణమాఫీ కాదని ఆయన సెటైర్లు వేశారు. కనీస మద్దతు ధర కొన్ని పంటల మీద 80 శాతం మోడీ ప్రభుత్వం పెంచిందని, కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తున్నా.. ధాన్యం కొనుగోలు లో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందింది? ఇది నేరపూరిత చర్య అని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రైవేట్ రైస్ మిల్లర్ లతో ఒప్పందం కుదుర్చుకుని రైతులకు అన్యాయం చేస్తుందని, రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందన్నారు. ఈ ప్రభుత్వానికి అధికారుల మీద అజమాయిషీ లేదా అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యం : మల్లు భట్టి విక్రమార్క




**తొలి అక్షరం/సంగారెడ్డి,జనవరి 3:** కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో 2030 నాటికి రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ పనిచేస్తోందని తెలిపారు. కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో ఆస్ట్రేలియా–ఇండియా క్రిటికల్ మినరల్స్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండ్రోజుల వర్క్‌షాప్ కార్యక్రమంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సింగరేణి ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. దేశ ప్రగతిలో ఐఐటీలది కీలక పాత్రని, మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఈ ఆధునిక దేవాలయాలైన ఐఐటీలకి అంకురార్పణ చేశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఐఐటీ హైదరాబాద్ విద్యాసంస్థ కాదని, ఆవిష్కరణలకు కేంద్ర బిందువని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఫ్లోటింగ్ సోలార్‌పై పెట్టుబడులు పెడుతామని, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణను మారుస్తామని ఆయన చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సంగారెడ్డికి ఐఐటీ వచ్చిందని భట్టి గుర్తు చేశారు. వైఎస్ రాజకీయ నేతే కాదు.. విజన్ ఉన్న గొప్ప నాయకుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు.

## మహిళా లోకానికి సాయిత్రిబాయి పూలే స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి)

జీవిస్తున్నా రన్నారు. అందుకే ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం రాసిన పెద్దలు కొన్ని హక్కులు కల్పించారని కవిత గుర్తు చేశారు. రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్‌కు దేశ ప్రజలందరూ చేతిలెత్తి మెక్కాలన్నారు. ఆయన హక్కులు కల్పించకపోతే ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికీ ఎటువంటి ఫలాలు దక్కేవి కాదని పేర్కొన్నారు. అలాగే బీసీలోని అన్ని కులాలకు రాజ్యాంగంలో రక్షణ కల్పిస్తే బాగుండేందని అన్నారు. 1953లో అప్పటి ప్రధాని నెహ్రూ బీసీలపై అధ్యయనం చేయడానికి కాకా కాలేల్కర్ కమిషన్ వేశారని, పాపం ఆ పెద్దమనిషి రెండేళ్లు శ్రమించి రిపోర్టు ఇస్తే నెహ్రూ దాన్ని తిరస్కరించారన్నారు. ఇది చరిత్ర, కాదనలేని వాస్తవం. మండల్ కమిషన్ రిపోర్టును పదేళ్లపాటు బీరువాలో పెట్టారన్నారు. మండల్ కమిషన్ రిపోర్టును వీపీ సింగ్ అమలు చేస్తే ఆయన ప్రభుత్వాన్ని కూలగొట్టారని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్చినం అవుతుందని ఆనాడు రాజీవ్ గాంధీ చెప్పలేదా?. బీసీల కోసం పోరాడే మమ్మల్ని మీకు ఇప్పుడు బీసీలు గుర్తుకు వచ్చారా? అని

## బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబు

(మొదటి పేజీ తరువాయి)

పులెల గోపీచంద్ అకాడమీ ఏర్పాటు చేశారని చెప్పారు. అనేకమంది క్రీడాకారులను తయారు చేసిన ఘనత గోపీచంద్ అకాడమీది అని తెలిపారు. బ్యాడ్మింటన్ ప్రోత్సాహానికి కూడా తాము ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 3వ తేదీనుంచి 10వ తేదీవరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంకింగ్ టోర్నమెంట్ జరుగుతుందని వివరించారు. గచ్చిబౌలి స్టేడియంలో ఈ టోర్నమెంట్ జరుగుగుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. దేశంలో బ్యాడ్మింటన్‌కు మంచి గ్రోత్ ఉందని.. వచ్చే ఏడాది నుంచి అంతర్జాతీయ టోర్నమెంట్లు నిర్వహిస్తామని భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పు÷–లలెల గోపీచంద్ తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అండర్ 19 ఆల్ ఇండియా జూనియర్, ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ బ్రోచర్‌ను మంత్రి శ్రీధర్ బాబు లాంఛ్ చేశారు. ఈ సందర్భంగా పు÷–లలెల గోపీచంద్ మాట్లాడారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు మంత్రి శ్రీధర్ బాబు ప్రెసిడెంట్ అయ్యాక మొదటిసారి కలిశామని అన్నారు. ఈరోజు నుంచి జనవరి 10వ తేదీ వరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంక్ టోర్నమెంట్ జరుగుతుందని తెలిపారు. 7వ తేదీన మంత్రి శ్రీధర్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ పెట్టాలనే నిర్ణయం మంచిదని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే క్రీడాకారులకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరమని చెప్పారు. క్రీడాకారులకు ఉద్యోగాలు, ప్రోత్సాహకాలు ఇస్తే బాగుంటుందని అన్నారు. స్పోర్ట్స్‌పై విధిస్తున్న జీఎస్టీ తీసివేస్తే బాగుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జీఎస్టీ తీసివేస్తే క్రీడాకారుల తయారీకి ప్రోత్సహించినట్లుగా ఉంటుందని పుల్లెల గోపిచంద్ పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి


**తొలి అక్షరం/మెదక్, జనవరి 3:** మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారు, ఆటో ఢీ కొనడంతో ముగ్గురు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన నర్సాపూర్ పట్టణ సమీపం లోని మెదలమ్మ గుడి సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..సంగారెడ్డి జిల్లా నర్సాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న రెండు ఆటోలను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే చనిపోగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చి క్షతగాత్రులను నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

(మొదటి పేజీ తరువాయి)

ఎల్లో అలర్ట్ జారీ చేశారు. రాజధాని హైదరాబాద్ నగరంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అత్యంత కనిష్ఠంగా హెచ్‌సీయూలో 8.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బీహెచ్‌ఈఎల్ వద్ద 8.8, రాజేంద్రనగర్‌లో 9.4, మౌలాలీలో 9.6, శివరాంపల్లిలో 10.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. దీంతో ప్రజలు చలికి వణికిపోయారు. శుక్రవారం రాత్రి కూడా ఇలాగే ఉంటుందని, ఉష్ణోగ్రతలు అతి తక్కువకు పడిపోతాయని వాతావరణ శాఖ తెలిపింది.

## సావిత్రి బాయి పూలేకు సిఎం రేవంత్ రెడ్డి నివాళి



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 03:** సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలేకు సిఎం రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయురాలి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఆమె అసాధారణ ప్రతిభాశాలి అని, ఆమె ఎందరో మహిళలకు విద్యనందించిన వ్యక్తి అని కొనియాడారు. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న మహనీయురాలు సావిత్రిబాయి పూలే

- ఎన్నో అవమానాలను భరించి మహిళలకు విద్య నేర్పిన గురువు సావిత్రిబాయి పూలే
- రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించడం గర్వకారణం
- జ్యోతిరావు సావిత్రిబాయి పూలే విగ్రహ కమిటీ చైర్మన్ తలారి అశోక్
- హరిపిరాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుక





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జనవరి 03:** మహిళలంటే వంటింటికి పిల్లలనుకునే యంత్రాలుగా మాత్రమే ఉపయోగించుకునే ఆ రోజుల్లో ఎన్నో అవమానాలను భరించి.. విద్యతోనే మహిళలకు విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన తన జీవిత భాగస్వామి జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ మహిళలకు విద్యను నేర్పిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని జ్యోతిరావు సావిత్రిబాయి పూలే విగ్రహ కమిటీ చైర్మన్ తలారి అశోక్ అన్నారు కొనియాడారు. శుక్రవారం తొర్రూరు మండలం హరిపిరాల ప్రభుత్వ పాఠశాలలో జ్యోతిరావు సావిత్రిబాయి పూలే విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పి విద్యార్థినీ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బివి రావు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం దర్గయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, మాజీ అధ్యక్షులు చెవిటి సధాకర్ లతో కలిసి తలారి అశోక్ మాట్లాడుతూ మనువాదపు కబంధ హస్తాల నుండి విముక్తి పరిచేందుకు ఎన్నో అవమానాలను భరించి మహిళలకు విద్యను నేర్పిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలేను ఎన్ని ప్రభుత్వాలు మారినా గుర్తించలేదని ఎప్పటినుండో సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్ణయించాలని మేధావులు పోరాటం చేస్తే ఏ ప్రభుత్వాలు చేయలేని పనిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బహుజన అణగారిన వర్గాల ప్రజలు రుణపడి ఉంటామని అన్నారు. త్వరలో మన పాఠశాలలో జ్యోతిరావు సావిత్రిబాయి పూలేల విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటున్నామని జనవరి 26 వరకు విగ్రహ ప్రతిష్ట పూర్తవుతుందని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలేలు చూపిన బాటలో పయనిస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు అనురాధ, సరిత, పద్మ లను శాలువాలతో సన్మానించి సత్కరించారు.గ్రామ ప్రముఖులు వల్లపు నారాయణ, రావుల కిషన్ రెడ్డి రణధీర్ రెడ్డి, గద్దల వెంకటేష్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, యువకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి



**తొలి అక్షరం/మరిపెడ, జనవరి 3:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాంపురం ప్రాథమక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదినం పురస్కరించుకొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త భారతదేశంలో అణగారిన వర్గాల కోసం, ప్రత్యేకంగా మహిళల కోసం విద్యావ్యాప్తి కోసం విశేషంగా కృషి చేసిందని అన్నారు.సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని అందరూ చక్కని విద్య నేర్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుగులోత్ మంగిలాల్,లింగాల మహేష్ గౌడ్,కవిత, వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి, సందీప్ కుమార్,సారిక విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్..



**తొలి అక్షరం/చెన్నారావుపేట జనవరి 3:** నూతన వదు వరులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆశీర్వదించారు..కల్ నాయక్ తండా గ్రామానికి చెందిన తరుణ్-అనూష ల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరైన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ నాయకుల తో కలిసి నూతన వదు వరులని ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్ నాయక్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి మాజీ ఎంపీటీసీ లు ఆవుల రాములు ఈర్యా నాయక్ శ్రీనివాస్ రెడ్డి జయేందర్ రెడ్డి నర్సు నాయక్ నర్సింహ రావులు బక్కన్న వాలు నాయక్ రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ జనహక్కుల పోరాట సమితి అధ్యక్షులుగా ప్రవీణ్ గౌడ్



**తొలి అక్షరం/పాపన్నపేట జనవరి 03:** గౌడజన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులుగా పాపన్నపేటకు చెందిన క్యాసగల్ల ప్రవీణ్ గౌడ్?,ఉపాధ్యక్షులుగా కుర్తివాడ ప్రసాద్ గౌడ్?,ప్రధాన కార్యదర్శిగా మహేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్?, ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గాగౌడ్ సమక్షంలో శుక్రవారం పాపన్నపేట మండల గౌడజన హక్కుల పోరాట సమితి నూతన కమిటిని నియమించారు.మండల కమిటి అధ్యక్షులు క్యాసగల్ల ప్రవీణ్? గౌడ్,ఉపాద్యాక్షులుగా ప్రసాద్ గౌడ్?, ప్రధాన కార్యదర్శి మహెశ్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా మల్లంపేటకు చెందిన మచ్చేంధర్ గౌడ్, కార్యదర్శి సాయి బాబా గౌడ్, కోషాధి కారి దున్న సాయి ప్రశాంత్ గౌడ్ నియమకం అయ్యారు. మా నియామకం పట్ల కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం



## సీఎం సహాయనిధి నుండి ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జనవరి 03:** తొర్రూర్ మండలంలోని శుక్రవారం గోపాలగిరి గ్రామానికి చెందిన వై సుందరయ్య %ా%/0 చంద్రయ్యకి సహాయంగా, ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్)ద్వారా అవసరమైన ఆర్థిక సాయాన్ని పొందేందుకు ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) 2,50,000 రూ.. మంజూరు చేయించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.తీవ్ర ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు. అనారోగ్యంతో చికిత్స కోసం ఆర్థిక సహాయం అవసరమైన వారికి. విద్యా అవసరాలు లేదా ఇతర అత్యవసర సమస్యలకు సంబంధించిన వారికి సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన ఆర్థిక సాయాన్ని ప్రజలు పునరావాసం, వైద్యం, అవసరాలకు ఉపయోగించుకునేందుకు ఇది చెల్లుతుంది.. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను గుర్తించి, ముఖ్యమంత్రి కార్యాలయంతో సమన్వయం చేసి అవసరమైన సాయం అందించడంలో చొరవ తీసుకొని పేద ప్రజలకు అందజేస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుంచు సంతోష్, స్థానిక నాయకులు, తదితరులు, పాల్గొన్నారు

## సామాజిక న్యాయం కోసం కృషి చేయడంలో ప్రైమ్9 న్యూస్ చానల్ సేవలు ప్రశంసనీయం

- ప్రైమ్ 9 న్యూస్ 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జనవరి 03:** సామాజిక న్యాయం కోసం కృషి చేయడంలో ప్రైమ్9 న్యూస్ చానల్ సేవలు ప్రశంసనీయం అని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.శుక్రవారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ప్రైమ్9 న్యూస్ 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..మీడియా సేవల ప్రాముఖ్యత మీడియా సమాజానికి విలువైన సమాచారం అందించడంలో మరియు ప్రజల మధ్య అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.క్యాలెండర్ ప్రాముఖ్యత 2025 క్యాలెండర్ ద్వారా న్యూస్ నెట్వర్క్ తమ సందేశాలను ప్రజలకు మరింత సమర్థంగా చేరవేసే ప్రయత్నం చేశారని చెప్పారు.సంవత్సరం పొడవునా ముఖ్యమైన సమాజానికి సంబంధించిన అంశాలు, చట్టాల వివరాలు, మరియు ప్రాథమిక హెల్ప్లైన్ సమాచారం. అందిస్తుందని తెలిపారు..ఈ క్యాలెండర్ సమాజంలోని వివిధ వర్గాల ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని, వారు మరింత అవగాహన కలిగి ఉండేందుకు తోడ్పడుతుందని చెప్పారు.. ప్రజల కోసం ఉపయోగకరంగా ఉండే ఒక సాధనంగా పనిచేస్తుందని, దీనిని అందరికీ అందుబాటులో ఉంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మరియు మీడియా ప్రతినిధులు వివిధ రంగాల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలేకు భారతరత్న ఇవ్వాలి

- అణగారిన వర్గాల మహిళలకు చదువు నేర్పిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే
- కెవిపిఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జనవరి 03:** అణగారిన వర్గాల మహిళలను బయటకు తీసుకువచ్చి చదువులు నేర్పిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే కు ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రదానం చేయాలని కెవిపిఎస్ తొర్రూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల మహేష్, డోనక దర్గయ్య లు అన్నారు. శుక్రవారం తొర్రూర్ మండల కేంద్రంలో కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే నేటి విద్యార్థులకు ఆదర్శనీయమని, ఆడపిల్లలకు చదువు కోసం మొట్టమొదటిసారి పాఠశాలను స్థాపించి వారికి విద్యను అందించిన గొప్ప సంఘసంస్కర్త, అనేక అవమానాలను ఎదుర్కొని, నాటి మూఢచారాలకు వ్యతిరేకంగా మహిళలకు విద్యను అందించడమే ధ్యేయంగా పనిచేయడంలో అగ్రభాగాన నిలిచిన సావిత్రిబాయి పూలే, కృషి వల్లనే నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళుతున్నారని, చదువుల తల్లి అంటేనే సావిత్రిబాయి పూలే అని, నాడు సమాజంలో ఉన్న అనేక సాంప్రదాయాలను ఎదిరించి బాలికలకు విద్యను అందించడం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలేను నేటి యువత స్మరించుకోవాలని ఆమె ఆశలను సాధించాలని వారు పిలుపునిచ్చారు.

## షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్03:** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల భాగ్యనగర్ కాలనీలో నేడు సావిత్రీబాయి పూలే జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సుల్తానగారు జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పోలేగారు చేసిన కృషిని వివరించారు ప్రిన్సిపాల్ మాట్లాడుతూసావిత్రీబాయి పూలే, స్త్రీ విద్యలో అగ్రగామిగా పనిచేసిన భారతీయ స్మారకార్థం, ఆమె చేసిన కృషి నేటికీ ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తుంది.విద్యా వ్యవస్థలో, ముఖ్యంగా బాలికలు మరియు మహిళలకు పాఠశాలలో ప్రవేశం కల్పించడంలో మరియు వారికి సాధికారత కల్పించడంలో మహిళా విద్యావేత్తలు పోషించే కీలక పాత్రను ఈ రోజు గౌరవిస్తుంది. అని తెలియపరచారు. ఈ కార్యక్రమంలో భాగంగా సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల తో అలంకరించి కేక్ కట్ చేసి సంబురాలను నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా పాఠశాలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియపరచుకున్నారు.




## మండల స్థాయి తెలంగాణ ఇంగ్లీషు ఒలంపియాడ్, ఎలోక్యూషన్ పోటీలు



**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 03:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దంతాలపల్లి లో మండల స్థాయి తెలంగాణ ఇంగ్లీషు ఒలంపియాడ్, ఎలోక్యూషన్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో మొదటి బహుమతి పొన్నం వినయ్ ఎనిమిది వ తరగతి జెడ్పిహెచ్ఎస్ ముప్పారం కలాన్ , రెండవ బహుమతి రొయ్యల బద్రీనాథ్ తొమ్మిది వ తరగతి జెడ్పిహెచ్ఎస్ దంతాలపల్లి,మరియు ఎలో క్యూషన్ కాంపిటీషన్లో మొదటి బహుమతి మోటం తిరుమలేష్ ఎనిమిది వ తరగతి జెడ్ పి హెచ్ ఎస్ దాట్ల, రెండవ బహుమతి కుంభం వర్ష తొమ్మిదవ తరగతి జడ్పిహెచ్ఎస్ దంతాలపల్లి గెలుపొందడం జరిగింది. గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రం తో పాటు బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వేణుమాధవ్ రెడ్డి, మరియు మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల ఎల్టా కన్వీనర్ ,బి సురేష్ కుమార్ , కో కన్వీనర్ కొంపెల్లి రామయ్య, ఆంగ్ల ఉపాధ్యాయులు బి వెంకన్న, సురేందర్ గుప్త, హరిబాబు, రామ్మూర్తి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప

**● హరిహర సుతనే శరణమయ్యప్ప ● శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ● అన్నప్రసాద వితరణ గావించిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్03:** శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు, హరిహర పుత్రుని ఆజ్ఞ లేనిదే అన్న ప్రసాద వితరణ కార్యక్రమం గావించే అదృష్టం లేదంటున్నారు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి. ఈరోజు షాద్ నగర్ పట్టణంలో స్థానిక శివ మారుతి అయ్యప్ప గీతా మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని గావించారు. మండలం రోజులపాటు అత్యంత కఠిన దీక్షతో, అయ్యప్ప మాలలు ధరించి, ప్రతినిత్యము అయ్యప్ప స్వామి పూజలు గావించి, శ్రద్ధ శక్తులతో అయ్యప్ప స్వామిని సేవించి, క్షణక్షణం అనుక్షణం అయ్యప్ప స్వామిని మనుషులు తలుచుకునే అయ్యప్ప స్వాములకు ఒక్కరోజైనా అన్నప్రసాద వితరణ గావించే అదృష్టం తనకు దక్కిందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. హరిహర సుతుని ఆశీస్సులతో, చల్లని చూపులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆకాంక్షించారు. అయ్యప్ప స్వాములు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణ గావించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు రేటికల్ నందిశ్వర్, వెంకట్రాంరెడ్డి, జూపల్లి కౌశల్య శంకర్, ఈశ్వర్ రాజు, కానుగ అనంతయ్య, సుదీర్, మానస యాదగిరి, వావిలాల సుజీవన్, పిల్లి శేఖర్, అద్దు ఎజాజ్, మాజీ జడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ, కొందుర్గు బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ నర్సిమ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రవిందర్ రెడ్డి, జంగిలి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పరపల్లి ప్రైమరీ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాలుకు సన్మానం



**తొలి అక్షరం/చెన్నారావుపేట జనవరి 3:** సావిత్రిబాయి పూలే జయంతి మహిళ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి ప్రైమరీ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయురాలు మారం సంధ్యను సన్మానం చేసిన ఉపాధ్యాయులు, అనంతరం హెడ్మాస్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు విద్యను ఎస్సీ, ఎస్టీ,బీసీ మహిళలు అందరికీ అందించడానికి 1848లో వీరికోసం తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే తో కలిసి పాఠశాలలను స్థాపించి జ్ఞానాన్ని అందించడంతోపాటు, సామాజిక రుగ్మతలను రూపుమాపి కోట్లాది పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే యొక్క జీవిత విషయాలు విద్యార్థులకు చక్కగా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మంచాల రమేష్ ,రాయబారపు ఓం ప్రకాష్, దొమ్మటి కొమురయ్య గారలు,పిల్లలు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని మహిళా ఉపాధ్యాయినిలకు సన్మానం అణగారిన వర్గాల కోసం, మహిళల అక్షరాస్యతకై జీవన పర్యంతం పోరాడిన భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తిగా మహిళా సాధికారత కోసం మరింత కృషి జరగాల్సిన అవసరం ఉందని, అప్పలరావుపేట హైస్కూల్ ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. నెక్కొండ మండలం అప్పల రావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా వేడుకలు నిర్వహించారు. పాఠశాలలో ని మహిళా ఉపాధ్యాయులు గీత భూలక్ష్మి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శోభారాణిలను శాలువాలు పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు, బాలికలు అని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఇప్పటికీ వారి పైన దాడులు, ప్రతీకార చర్యలు జరుగుతున్నాయన్నారు. వీటిని నిరోధించినప్పుడే పూలే ఆశయాలు ఆచరణలో నెరవేరుతాయన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, గీత ,యాకయ్య, భూలక్ష్మి వెంకట్రాజం, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ బంగ్లాలో 12వా తారీకు నూతన ఎడిఎంఎస్ బైక్ షోరూం ప్రారంభం

**● ప్రారంభోత్సవ ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల అభినవ రెడ్డి**



**తొలి అక్షరం/మరిపెడ, జనవరి 3:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో 12వ తారీఖున ఏర్పాటు అయ్యే నూతన ఏ డి ఎం ఎస్ బైక్ షోరూం ప్రారంభత్సవనికి కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మరియు స్నేహయూత్ అధ్యక్షలు నూకల అభినవ్ రెడ్డి ని ప్రత్యాక ఆహ్వానితులు గా ఆహ్వానించిన స్టార్ ఏజెన్సీ రహీముద్దీన్ ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షలు తాజుద్దీన్ మాజీ ఎంపిటిసి అంభరీష గౌడ్ మెంచ్ అశోక్ అల్వాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే మహనీయురాలు

**● భారతదేశంలో సమ సమాజ స్థాపన నిర్మాణం కోసం, మహిళా విద్యాభివృద్ధికి తోడ్పడిన ఉత్తమురాలు ● సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపించడం సంతోషకరం ● సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం గర్వకారణం ● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్03:** భారతదేశంలో సమ సమాజ స్థాపన నిర్మాణం కోసం, సమాజాన్ని అన్ని రకాలుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో జ్యోతిబాపూలే, మరియు సతీమణి సావిత్రి భాయి పూలే ప్రభుత్వాలు సహకరించక పోయిన సొంత పాఠశాలలు ఏర్పాటు చేసి నిర్మాణం చేసి గొప్ప సామాజిక సేవ చేసిన సంఘసంస్కర్తలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక గొప్ప నిర్ణయం తీసుకుందని సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా అధికారికంగా రాష్ట్రవ్యాప్తంగా జయంతి ఉత్సవాలు నిర్వహించడం, మహిళలకు కూడా గర్వకారణమైన 200 సంవత్సరాల కింద సావిత్రిబాయి పూలే ఆలోచనలు, మహిళా అభివృద్ధి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై ఆలోచన చేసిన సావిత్రిబాయి పూలే గొప్ప మహనీయులని తెలిపారు. వారిద్దరి ఆశయాలను ఆలోచనలను మన మనసు నుంచి వారి మార్గంలో నడిచి వారిని ఆదర్శంగా తీసుకోని అందరం ముందుకు సాగాలన్నారు. పూలే దంపతుల కన్న కలలు నిజం కావాలంటే మనందరం వారి ఆశయ సాధనలో ముందుండాలన్నారు. స్వాతంత్రం రాకముందే ప్రజాస్వామ్యం ఎలా ఉండాలో కలలుగొన్న పూలే దంపతులు నిజంగా మహనీయులను కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మహనీయురాలు సావిత్రిబాయి పూలే ఘనంగా నివాళులు అర్పించారు.

## మహిళా సాధికారతకు మరింత కృషి జరగాలి

**● ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు**
**● క్రాంతి హై స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**
**● పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్**



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చంద్రుగొండ క్రాంతి హై స్కూల్ లో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ, మరియు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను క్రాంతి హై స్కూల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్ మాట్లాడుతూ సమాజంలో మహిళల అభ్యున్నతికి దారిచూపిన మాకు దర్శకాలను, కుల వివక్షత, పితృ స్వామిక పీడనపై పోరాడిన వీరనారి సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళల విద్యకు అభ్యున్నతికి సమ సమాజానికికృషి చేయడం జరిగిందని, మహిళా ఉపాధ్యాయులందరికీ సభా ముఖంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒక్కరోజు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ విద్యార్థిని, విద్యార్థులు జిల్లా విద్యా అధికారిగా గజ్జెల విప్లవ్, జిల్లా డిప్యూటీ విద్యాధికారిగా రాజ్ కుమార్, పాఠశాలకు ఒక్కరోజు ప్రధానోపాధ్యాయులుగా వ్యవ వ్యవహరించిన రచన, ఉపాధ్యాయుల వ్యవహరించి వివిధ విద్యార్థిని ఉపాధ్యాయులు మరియు ప్రత్యేకంగా ఎమ్మెల్యేగా



వ్యవహరించిన పొన్నాల రిత్విక్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవడం జరిగింది. మిగతా విద్యాబోధనలో భాగంగా అత్యుత్తమమైనటువంటి ప్రతిభను కనబరిచిన విద్యార్థి ఉపాధ్యాయులు జే, దేవేందర్, శ్రీజ,జక్కుల సింధుజ, శ్రీరాముల జనసేన్, జనతన్, జాహ్నవి మిగతా విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా వ్యవహరించడం జరిగింది. క్రాంతి హై స్కూల్ ఉపాధ్యాయ బృందం సహాయ సహకారాలు అందించడం జరిగింది వారిలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఏ, సదానందం , బి,సూరయ్య బి,రమేష్ ఎస్,రాజమౌళి జి,సంపత్, పి,సుమన్, డి,శ్రీనివాస్, కే సుధాకర్, ఈ,మాధవి, రవళి,సౌజన్య,రమాదేవి,శిల్పా, పద్మా మేడం లు పాల్గొన్నారు.

## బీసీ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్03:** తెలంగాణ బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి,యాదయ్య , సంయుక్త కార్యదర్శి బుడ్డ నర్సింలు , బీసీ మహాసభ యువత విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీధర్ వర్మ , ఉపాధ్యక్షులు మంగ అశోక్‌లు పాల్గొన్నారు.

## జడ్‌పిహెచ్‌ఎస్ గర్ల్స్ హైస్కూల్ పాధ్యాయురాలకు ఘనంగా సన్మానలు





**తొలి అక్షరం/బయ్యారం డిసెంబర్ 3:** మహబూబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ఈరోజు జరిగిన జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ బయ్యారం పాఠశాల యందు జి,లక్ష్మణరావు అధ్యక్షతన ఉపాధ్యాయులు టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు బాలు నాయక్, టీ టి ఎఫ్ రాష్ట్ర కోశాధికారి రూప్లా నాయక్, టి ఎస్ టి టి ఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం, బద్రునాయక్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జన్మదినం సందర్భంగా శ్రీమతి కె సంధ్యారాణి,లావణ్య, బి,పల్లవి ఎం, సునీత ఆర్,శ్రీలత టీ,వనజ డి అరుణ,ఎస్,నాగలక్ష్మి వారిని ఘనంగా శాలువలతో సన్మానించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దేవేంద్ర చారి గారు ముఖ్యఅతిథిగ పాల్గొని నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులు రూపుదిద్దుకొని సావిత్రిబాయి పూలే ఆశయ సాధనలో నడవాలని సమాజానికి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని విద్యార్థిని విద్యార్థులు తెలియజేయడం జరిగింది. స్కూలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి

**- క్యాండిల్స్‌తో నివాళులు అర్పించిన బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్**

**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్03:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని ఎస్టీ కాలేజ్ హాస్టల్ లో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే దేశానికి తొలి మహిళా ఉపద్యాయురాలని వారు అన్నారు ఎన్నో అవమానాలను ఎదుర్కొని పేద మహిళలకు పాఠశాలలు ఏర్పాటు చేసి చదువు చెప్పిన మహనీయురాలని ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉన్నదని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు రాజేష్ చౌహాన్,శ్రీను నాయక్ తదితర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్, వ్యకృత్వ పోటీలు



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 3:** వరంగల్ జిల్లా నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ వరంగల్ ఆధ్వర్యంలో రాష్ట్ర జిల్లా మరియు మండల విద్యాశాఖ సహకారంతో మండల స్థాయి (టిఈవో) తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ మరియు ఎలక్యూషన్ కాంపిటీషన్ వ్యకృత్య ల లో పోటీలను 8వ, 9వ, తరగతి విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలు రెండు విభాగాలుగా నిర్వహించడం జరిగింది. మొదటి విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, రెండో విభాగంలో కేజీబీవీ, మోడల్ స్కూల్స్ పాల్గొనడం జరిగింది. ఇందులో మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేజీవీబీ నెక్కొండ మోడల్ స్కూల్స్ నెక్కొండ నుండి 8వ, 9వ, తరగతి విద్యార్థిని విద్యార్థులు దాదాపుగా 25 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ పోటీలో జిల్లా పరిషత్ విభాగంలో టిఈవో లో కే,సోనాలిక తొమ్మిదవ తరగతి జిల్లా పరిషత్ నెక్కొండ మొదటి స్థానం, ఏ, ఇందు తొమ్మిదవ తరగతి జిల్లా పరిషత్ పాఠశాల అప్పాల్ రావుపేట రెండో స్థానాన్ని పొందారు. వికృత్వ పోటీల్లో జిల్లా పరిషత్ నెక్కొండ కు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని కే, సోనాలిక మొదటి స్థానాన్ని, జిల్లా పరిషత్ అప్పల్ రావుపేట విద్యార్థిని కే,శ్రీనిధి రెండవ స్థానాన్ని పొందారు. రెండో విభాగంలో డీఈఓ లో మోడల్ స్కూల్ విద్యార్థులు ఈ, అశ్లేష్, డి,మణికంఠ మొదటి స్థానాలు పొందారు. వికృత్వ పోటీల్లో జి,నిహారిక 8వ తరగతి, కేజీబీవీ నెక్కొండ మండలం మొదటి స్థానాన్ని, బి కిషోర్ కుమార్ మోడల్ స్కూల్ విద్యార్థి రెండవ స్థానాన్ని పొందారు. ఈ సమావేశంలో నెక్కొండ మండల ఎం ఈ ఓ రత్నమాల, జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ నెక్కొండ ప్రధానోపాధ్యాయులు రంగారావు,మండల నోడల్ ఆఫీసర్ రవికుమార్,ఈఎల్టి ఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు వి,లక్ష్మణ్ మండల ఆర్గనైజర్ వినయ్ కుమార్, గైడ్ టీచర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోక లీలావతి ముగ్గుల పోటీల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి




**తొలిఅక్షరం/నర్సంపేట, జనవరి 3:** గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ముగ్గుల పోటీలపోస్టర్ ఆవిష్కరించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముగ్గుల పోటీల పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.నర్సంపేట పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా గత పది సంవత్సరాలుగా గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి 2025 ముగ్గుల పోటీల్లో స్థానిక మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని కోరారు.ఇలాంటి మంచి కార్యక్రమాలను మన నియోజకవర్గ పరిధిలో గత పదేళ్లుగా నిర్వహిస్తున్న గోక లీలావతి ట్రస్ట్ చైర్మన్ గోక వినోద్ బాబు,స్వప్న, దంపతులను గోక లీలావతి ట్రస్ట్ అధ్యక్షులు గోక రామస్వామి ను అభినందించారు.

## సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమం

**తొలిఅక్షరం/కోరుట్ల జనవరి 3:** భారతదేశపు మొట్టమొదటి మహి ళా ఉపాధ్యాయురాలుసావిత్రి బాయి పూలే 145వ జయంతి కార్యక్రమం మెట్ పల్లి లో సావిత్రి బాయి పూలే విగ్రహం వద్ద జయం తి కార్యక్రమం బామ్ సేఫ్ మరియు భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.బామ్ సేఫ్ రాష్ట్ర నాయ కులు దయ్యా రాజారాంభారతీయ విద్యార్థి మోర్చా మెట్ పల్లి నాయ కులు నీరటి మాధవన్ బి వై ఎం రాష్ట్ర అధ్యక్షులు దయ్యా రఘువీ ర్ జెట్టి లింగం తుల రాజేందర్ బర్ల సాయన్న యమ రాజయ్య గోరు మంతుల సురేందర్ నీరటి నరేం దర్ సోమిడి శ్యామ్ తొగెటి అంజ య్య సోమిడి మహేందర్ సిర్ణం తి రుపతి రెడ్డి సోమిడి జైరామ్ ఉపా ధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు కార్మికులు కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్యవంతానికి మొదటి మైలురాయి సావిత్రిబాయి పూలే

- **దళిత బహుజన శ్రీ జనోదరణకు అక్షరాభ్యాసాన్ని అందించడానికి జీవితాన్ని అనుకితం చేసిన గొప్ప మొదటి ఉపాధ్యాయురాలు**
- **విజ్ఞాన భారతి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు అక్కెనపల్లి సతీష్ కుమార్**





**తొలిఅక్షరం/పర్వతగిరి, జనవరి 03:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని చింత నెక్కొండ లోని విజ్ఞాన భారతి విద్యాలయంలో మహిళల చైతన్యానికి మొదటి మైలురాయినటువంటి సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. దళిత, బహుజన మహిళ సాధికారత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహిళలకు గురువు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని విజ్ఞాన భారతి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు అక్కెనపల్లి సతీష్ కుమార్ కొనియాడారు.సావిత్రిబాయి పూలే ( 1831 జనవరి 3 – 1897 మార్చి 10 ) భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయినీ,రచయిత్రి, నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావు పూలే,భార్య కుల,మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి,ఆధునిక విద్య ద్వారానే స్త్రీ యొక్క విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి ఒకటిన పూణేలో మొట్ట మొదటిసారిగా బాలికల పాఠశాలను ప్రారంభించడం జరిగింది. కుల వ్యవస్థకు పిత్రుస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రులు, అస్పృశ్యులు, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయడం.తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం పురుషాధికత ధోరణి కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ, కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్య మాత్రమే తెలుసు,కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలని వివిధ ప్రజల ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహిళగా కొనియాడడం జరిగింది. ఈ సందర్భంగా చింత నెక్కొండ లోని విజ్ఞాన భారతి విద్యాలయంలో ఉపాధ్యాయునిగా విద్యను బోధిస్తున్నటువంటి ఉపాధ్యాయురాలను సభ ముఖంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అక్కెనపల్లి రజిత–సతీష్ కుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## బిసి జనసభ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 194 జయంతి వేడుకలు...

- **మహిళల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...**
- **మొట్ట మొదట బాలికల పాఠశాలను ఏర్పాటు చేసిన ఘనత వారికే దక్కుతుంది..**





**తొలి అక్షరం/బయ్యారం డిసెంబర్ 3:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ఈరోజు జరిగిన మహిళా సాధికారతే సావిత్రిబాయి పూలే ఆశయమని ఆమె ఆశయ సాధన చేసి ఉన్నంత శిఖరాలను అభ్యసించి ఆమె ఆ రోజుల్లో మొట్టమొదటి పాఠశాలను ఉపాధ్యాయురాలు గా ఉండడంతోనే ఈరోజు ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నంత శిబిరాలను అభ్యసించి మంచి హోదాలలో ఉన్నటువంటి ఈ రోజులు ఉద్యోగ అవకాశాలు వచ్చాయంటే ఆ ఘనత సావిత్రిబాయి పూలే దక్కింది. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఈ రోజు బిసి జనసభ రాష్ట్ర నాయకులు గౌని భాస్కర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బయ్యారం సింగిల్ విండో చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని, వారు బాలికల చదువుకోరకు తన భర్త మహాత్మ జ్యోతిబాపూలే దగ్గర తను చదువు నేర్చుకుని, బాలికల పాఠశాలను ఏర్పాటు చేసిన ఘనత వారికే దక్కుతుందని, సావిత్రిబాయి పూలే స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని వారు కోరారు.సింగిల్ విండో డైరెక్టర్లు, తిరుమల ప్రభాకర్ రెడ్డి, చెరుకుపల్లి నాగమణి నర్సయ్య, సిపిఐ మండల కార్యదర్శి శ్రీను,ఐ.ఎన్.టి.యు.సి. మండల ఉపాధ్యక్షుడు బరిగెల ఉపేందర్, కాంగ్రెస్ యువజన అధ్యక్షులు మంద నాగరాజు,కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి,నాయకులు వీరబోయిన సంపత్, తునికిపాటి నాగేందర్, సంకు సత్తిరెడ్డి, సూరం సుధాకర్ రెడ్డి,పగడాల శ్రీను, నరేందర్ చారీ,వీరబాబు తదితరులు పాల్గొన్నారు

## తరతరాలకు తరగని స్ఫూర్తి ప్రదాత సావిత్రి పూలే

- **సావిత్రిబాయి ఆశయ సాధనకు కృషి చేద్దాం**
- **ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆకాష్ నాయక్**

**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్03:** తరతరాలకు తరగని విద్యాప్రదాత సావిత్రిబాయి పూలే జీవితం, కృషీ భారతీయ సమాజంలో సమానత్వం, విద్య, మహిళా హక్కుల కోసం నిలిచిన మైలురాయిగా నిలిచాయని ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆకాష్ నాయక్ అన్నారు. మండల కార్యాలయం ఎదుట సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకున్న సందర్భంగా పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆనాటి ఆ కాలంలో ఎదుర్కొన్న కష్టాలు, విపత్కర పరిస్థితులను అధిగమించి బడుగు, బలహీన వర్గాలకు విద్యా జ్యోతిగా వెలిగిందన్నారు. నేటి యువత సావిత్రిబాయి ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ఆవశ్యకత ఉందన్నారు. అసమానతలను తొలగించి, సమాన హక్కులు కల్పించే దిశగా యువత దూకుడుగా ముందుకు రావాల్సి ఉందన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారత, విద్యా ప్రాముఖ్యతను ప్రచారం చేయడం, ఆచరణలోకి తేవడం ఆమెకు నిజమైన గౌరవ నివాళి అర్పించిన వాళ్ళం అవుతామని ఏఐఎస్ఎఫ్ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాహుల్, సంతోష్, ప్రవీణ్ , దిర్షిణం శంకర్, ఎస్పీ బాలు తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రి బాయిపూలే నేటీ మహిళా తరానికి ఆదర్శం: ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్..

- **మహిళలకు పెద్దపీట వేసిన ప్రజా పాలన ప్రభుత్వం..**
- **మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా జయంతి ఉత్సవాలు..**





**తొలి అక్షరం/నెల్లికుదురు,జనవరి 3:** సావిత్రిబాయి పూలే నేటి మహిళా తరానికి ఆదర్శంగా నిలుస్తుంది ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ యువత రాజకీయ పక్షాల స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బంజర గ్రామంలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంధకార భారతావనిలో మెరిసిన వేగుచుక్క సావిత్రిబాయి పూలే అని కొనియాడారు ఆమె బాలిక విద్యను ప్రోత్సహించి సమాజంలో ఉన్న అసమానతలు నువ్వు మా రూపుమాపడానికి కృషి చేసిందని అన్నారు మూఢనమ్మకాలను నిర్మూలించడం కోసం సామాజిక న్యాయం కోసం విశేకృషి చేశారన్నారు. కొలుత సావిత్రిబాయి పూలే పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పూలమాలలువేసిన వారిలో ఎంపీడీవో బాలరాజు, ఎంపి ఓ పద్మ , జిల్లా సీనియర్ నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, డి సిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి , రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కన్వీనర్ గుట్టయ్య గౌడ్, నాయకులు నెలకుర్తి వెంకట్ రెడ్డి, గాయపు అర్జున్ రెడ్డి, కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి కదారి ఉమేష్,తదితరులు పాల్గొన్నగా **మండలంలో జిజేసి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో..** పూలే వేడుకలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్, అధ్యాపకులు బండి శ్రీనివాస్ ప్రకాష్ బాబు ,కవిరాజు నాగేశ్వరరావు వెంకటేశ్వర్లు రామ్మూర్తి సుధాకర్ బాబు మహేందర్ శ్రీనివాస్ రఘురాం సతీష్, సుభాష్ అధ్యాపకేతర్లు రవిశంకర్ లక్ష్మణ్ పాల్గొనగా..**అఖిల పక్ష నేతల ఆధ్వర్యంలో ..** స్థానిక విశ్రాంతి భవనంలో జరిగిన సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి మండల అధ్యక్షులు వరిపెల్లి ఉప్పలయ్య,మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు,జే ఎమ్ ఎమ్ నేత ,ఆశోధ భాస్కర్,సిపిఎం నాయకులు బాబు గౌడ్,టౌన్ అద్యక్షులు రత్నపురపుయాకయ్య, సట్ల కూడా యాకయ్య, నరేష్,నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు ఎదురు లేదు..ప్రజా పాలనకు తిరుగు లేదు...

**● 60 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం... ● సంక్షేమ పథకాలను ప్రజల్లోనికి తీసుకెళ్లండి.. కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపు.. ● గ్రామాలలో దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు: ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**







**తొలి అక్షరం/నెల్లికుదురు,జనవరి 3:** కాంగ్రెస్ పార్టీ కి ఎదురు లేదు, ప్రజా పాలనకు తిరుగులేదని ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ అన్నారు.శుక్రవారం నెల్లికుదురు మండలంలోని సంధ్య తండాశివారు (కాస్య తండా ), బంజారా , లక్ష్మీపురం గ్రామ శివారు మంగళ తండ రావిరాల నెల్లికుదురు బ్రాహ్మణ కొత్తపల్లి,గ్రామాలలో చేపట్టిన ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన సుమారు 12 పనులకు గాను 60 లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్లనిర్మాణ పనుల్లో ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజాప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమలక్ష్యమని,ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిపాలెంలో ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్నలను పొందింది అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి పాలను కొనసాగించి, ప్రజలచేతిలో తిరస్కరించబడిందన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులు గెలిపించుకోవలసిన బాధ్యత ప్రతి కార్యకర్త నాయకులపై ఉందన్నారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో దాచుకుంటామని, ఎవరు ఎలాంటి అపోహ పడవలసిన అవసరం లేదన్నారు.నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు, గ్రామాల్లో సమస్యలు తమ దృష్టి తీసుకురావాలని తెలిపారు, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజు , ఎం పి ఓ పద్మ, పి ఆర్ డి,ఈ రాజశేఖర్,జిల్లాబ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,జిల్లా కార్యదర్శి లక్ష్మారెడ్డి,వైస్ ఎంపీపీ వెంకటేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మౌనేందర్,మండల యూత్ అధ్యక్షులు మద్ది రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాస వెంకట్ రెడ్డి, నెలకుర్తి వెంకటరెడ్డి,బత్తిని పార్థసారథి, క్రాంతి రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు భాస్కర్ నాయక్, తూళ్ళనరేందర్,గాయపు అర్జున్ రెడ్డి, పట్నం శెట్టి నాగరాజు,కొప్పు శ్రీను,బాలాజీ నాయక్,మల్లేశం,శంకర్, చేన్నబోయిన శ్రీనివాస్, అశోద బీముడు, శేఖర్ చింటూ శ్రీధర్ ఆగ్రో ఉపేందర్,మదారి ప్రశాంత్ గంకిడి ఎల్లారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి నాయకులు,కార్యకర్తలు, తదతరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవకారులు సావిత్రిబాయి పూలే

**● భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి చిరస్మరణీయం ● బ్రహ్మనిజంపై పోరే సావిత్రిబాయికి నిజమైన నివాళి ● SFI రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్03:** షాద్ నగర్ SC కాలేజ్ హాస్టల్ వసతి గృహంలో ఎస్ఎఫ్ఐ కమిటీ తరఫున భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ సెమినార్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో SFI రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ భారతదేశంలో అగ్రవర్ణ వ్యవస్థ ఆధిపత్యం వహిస్తున్న సమయంలో జ్యోతిబాపూలే చదువు నేర్చుకుని తన భార్య సావిత్రిబాయి పూలే గారికి చదువు నేర్పి ఇంటి నుండే సమాజ మార్పును మొదలుపెట్టారని కొనియాడారు ఆ మార్పు పూర్తి మహారాష్ట్ర అలాగే దేశమంతా వ్యాప్తి చెంది ఎంతోమందిని నిరక్షరాశులకు ముఖ్యంగా మహిళలు నిమ్న వర్గాల ప్రజలకు సత్యశోధకు సమాజ్ ద్వారా చదువు నేర్పించి వారి స్థితిగతులను మార్చారని అన్నారు నేటితరం యువత విద్యార్థులు సావిత్రిబాయి పూలే గారి జీవితాన్ని పూర్తిగా తీసుకొని అసమ సమాజంలో వస్తున్న రుక్మతులకు అలాగే పాస్టర్ ప్రదేశాల విశ్వ సంస్కృతి ప్రత్యామ్నాయ సామాజిక విప్లవం సాధించవలసిన అవసరం ఉన్నదని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో SC హాస్టల్ కార్యదర్శి దశరథ్, మరియు SFI నాయకులు జగదీష్, కేశవులు, అమరనాథ్,శివ,రాఘవేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## లాయర్లకు ఒక ఎమ్మెల్సీ నియోజకవర్గం తీసుకొస్తాను: మాదినం గంగాధర్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,జనవరి3:** సంగారెడ్డి బార్ అసోసియేషన్ సమావేశంలో మధనం గంగాధర్ సంగారెడ్డి బార్ అసోసియేషన్ పూర్తి మద్దతు ఎమ్మెల్సీ అభ్యర్థిగా అందరినీ ఏకం చేస్తున్న మాదినం గంగాధర్.ఉమ్మడి మెదక్ జిల్లా పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి దిగిన మాదినం గంగాధర్ మెదక్ జిల్లా సంగారెడ్డి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి జనరల్ సెక్రెటరీ అభిమన్యు న్యాయవాదులు బార్ హాల్ నందు సమావేశం నిర్వహించడం జరిగింది.దీనిపై కౌన్సిల్ సభ్యులు అందరూ మాట్లాడుతూ....12 ఏళ్ల అత్యున్నత పదవిని త్యాగం చేసి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలుస్తున్న మాదినం గంగాధర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని సభ్యులందరూ కోరడం జరిగింది.బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...ఈ విషయమై చర్చించి తప్పకుండా అంతులేని న్యాయవాదులు మరి వారి కుటుంబ సభ్యులు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ వచ్చే ఎన్నికల్లో తప్పకుండా మా సంపూర్ణ మద్దతు మీకు ఉండగలదని తెలిపినారు.అటు పిమ్మట బార్ అసోసియేషన్ అధ్యక్షులైన విష్ణువర్ధన్ రెడ్డి ని శాలువతో గంగాధర్, అడ్వకేట్ చిత్తారి అనంతయ్య నీ సన్మానించడం జరిగినది.సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు విద్యాశాఖ సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు విధులు నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని పర్మినెంట్ పే స్కేల్ కల్పించడం గురించి ఇతర డిమాండ్స్ గురించి గత 28 రోజుల నుండి ధర్నా చేస్తున్న ఉద్యోగుల శిబిరమునందు వారి కోరికలు న్యాయమైనవని ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని వారి డిమాండ్స్ ని నెరవేర్చాలని దానికి మా సంపూర్ణ మద్దతు ఉండగలదని వారి గురించి మాట్లాడడం జరిగింది.అందులో భాగంగా మాదినం గంగాధర్,చిత్తారి అనంతయ్య,మోతి శ్రీనివాస్ హాజరు కావడం జరిగినది.



# బీసీల ద్రోహి బిఆర్ఎస్ పార్టీ

**● బీసీలపై బిఆర్ఎస్‌ది కపట ప్రేమ**

**● బీసీ నాయకుడు కత్తుల రామచంద్ర యాదవ్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సాంబ),జనవరి3:** బీసీలపై బిఆర్ఎస్ ది కపట ప్రేమని,నిజంగా చిత్తశుద్ధి ఉంటే అధ్యక్షునిగా బీసీని నియమించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బీసీ నాయకుడు కత్తుల రామచంద్ర యాదవ్ హితు పలికారు. పాలకుర్తి మండల కేంద్రంలో విలేకరులకు ఇచ్చిన ప్రెస్ నోట్ లో మాట్లాడుతూ...కేటీఆర్,కవిత పదేపదే బీసీల గురించి మాట్లాడుతున్నారు.10 ఏళ్లు అధికారంలో ఉండి ఏనాడు బీసీల గురించి మాట్లాడిన వారు,బీసీల అభ్యున్నతి కోసం బడ్జెట్లో నిధులు కేటాయించకపోగా ఉన్న బీసీ లకిచ్చే రాయితీలను ఎత్తివేసి, కేవలం ఓట్లు వేయించుకొని అధికారం అనుభవించి అధికారం పోయిన తర్వాత బీసీల జపం చేస్తున్నారని ఇది ప్రజలందరూ గమనిస్తున్నారని ఈ సందర్భంగా హెచ్చరించారు.జనాభాలో అధికంగా ఉన్న బీసీలకు కాంగ్రెస్ పార్టీ అధిక ప్రాధాన్యం ఇచ్చింది అనడానికి, పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ నిదర్శనమని సూచించారు.ఇంకా వారు మాట్లాడుతూ... బహుజనుల కోసం పాటుపడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని మిగతా పార్టీలు కేవలం బీసీలను ఓటు బ్యాంకు కోసం మాత్రమే ఉపయోగించుకుంటున్నాయని అన్నారు. ఇకనైనా వాస్తవాలు తెలుసుకుని మలుచుకుంటే, భవిష్యత్తులో ప్రతిపక్ష పాత్ర అయినా మిగులుతుందని లేకపోతే అది కూడా మిగలదని హెచ్చరించారు.



## మౌంట్ ఫోర్ట్ హైస్కూల్లో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం




**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో, జనవరి 3:** విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, బహుజన చైతన్య స్ఫూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా స్థానిక మౌంట్ ఫోర్ట్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్ మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు భారత సమాజంలో చారిత్రాత్మక మార్పునకు పునాది వేశారన్నారు. మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించి, అణచివేయబడిన వర్గాలకు న్యాయం అందించేందుకు తన జీవితాన్ని అర్పించారని,లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. మహిళల సాధికారత, ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు అవసరమైన నైపుణ్యాల వృద్ధికి ,మహిళలను అక్షరాస్యులను చేయడానికి సావిత్రిబాయి పూలె ఎంతో శ్రమించారని, ఆమె త్యాగానికి, కృషికి గుర్తింపుగా సావిత్రిబాయి పూలే గారి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఘనంగా జరుపుకున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్ తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్, పాల్ వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జోష్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుక

**● మహిళల చైతన్యవంతానికి మొదటి మైలురాయి సావిత్రిబాయి పూలే ● దళిత బహుజన స్త్రీల విద్యకు మొదటి గురువు ● బుర్రి సాగర్ నర్సంపేట బిఎస్పి పార్టీ అధ్యక్షుడు**

**తొలిఅక్షరం/నర్సంపేట, జనవరి 3:** దళిత బహుజన మహిళ సాధికారత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహిళలకు గురు వుమొదటిమహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గారని తెలంగాణ గురుకుల పేరెంట్స్ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మేసి దేవేందర్ అన్నారు.శుక్రవారం నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు లోని తెలంగాణ ఉద్యమకారుల సెంటర్లో సావిత్రిబాయి జయంతినీ ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నారు .సందర్భంగా బి.ఎస్.పి నర్సంపేట అధ్యక్షులు బుర్రి సాగర్ టి జి పి వరంగల్ అధ్యక్షులు మైసి దేవేందర్ మాట్లాడుతూ. సావిత్రిబాయి పూలే గొప్ప మహనీయురాలు మహిళలను సమాజంలో గుర్తుండి పోయేలా విద్యాభ్యాసం అందించి తన జీవితాన్ని అంకితం చేసిన మొదటి ఉపాధ్యాయురాలు అని తెలిపారు. దళిత ఉద్యమ నాయకులు జొన్న రవి మాట్లాడుతూ దళిత బహుజన మహిళల కోసం ఆధునిక సమాజంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొనే స్త్రీ జాతిని మేల్కొల్పాలని పట్టుదలతో ఆనాడు సావిత్రిబాయి తల్లి మహిళా లోకానికి మొట్టమొదటిగా కుమారుడు మహా గొప్ప ఉపాధ్యాయురాలని కొనియాడారు. ఈనాటి సమాజంలో స్త్రీ విద్యాభివృద్ధికి కృషిచేసిన గొప్ప యోధురాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీజీపీఏ నాయకులు మంచాల వెంక తేశ్వర్లు, జొన్న శ్రీనివాస్, ఆటో యూనియన్ నాయకులు ఉపేందర్ రమేష్ గుర్రం రవి జంగిలి ప్రశాంత్ సంపత్, ఉపాధ్యాయ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు,ఎమ్మార్పీఎస్, తెలంగాణ ఉద్యమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

